


# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | ఆదివారం 5-7-2020 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-201 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 293 | పేజీలు: 4 | వెల: రూ.1/-


# బుద్ధుడి బోధనలు సదా స్మరణీయం

## ఆషాడ పూర్ణిమ సందర్భంగా మోదీ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ,జూలై4(ఆర్‌ఎన్‌ఎ): ధర్మచక్ర దినోత్సవ సంబరాల సందర్భంగా ప్రధాని మోదీ గౌతమ బుద్ధుడి శాంతి బోధనలను గుర్తు చేశారు. ఆషాడ పూర్ణిమ సందర్భంగా తొలుత మోదీ శుభాకాంక్షలు తెలిపారు. దీన్నే గురు పూర్ణిమ అంటారన్నారు. గురువులను గుర్తు చేసుకోవాల్సిన సుదినం అన్నారు. ఆ స్ఫూర్తితోనే బుద్ధ భగవాన్‌ను స్మరిస్తున్నట్లు ఆయన చెప్పారు. 21వ శతాబ్దం పట్ల తాను విశ్వాసంతో ఉన్నానని, తన యువ స్నేహితులతో ఈ ఆశావాహ దృక్పథంతో ఉన్నట్లు తెలిపారు. విశ్వసమ స్యలకు యువ మేధావులు పరిష్కారాలు వెతుకుతున్నారని, భారత్‌లో అతిపెద్ద స్టార్ట్ అప్ వ్యవస్థ ఉన్నదని, యువత మిత్రులంతా బుద్ధుడి బోధనలను అనుసరించాలని ప్రధాని మోదీ సూచించారు. బుద్ధుడి బోధనలు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. ఆశ, ఆవిష్కరణ, కరుణ ఎలా సమస్యలను పరిష్కరిస్తాయో తెలుసుకోవాలంటే, మీలాంటి యువత మొదలుపెట్టిన స్టార్ట్ అప్‌ల గురించి తెలుసుకోవాలన్నారు. గౌతమ బుద్ధుడు సర్‌నాథ్‌లో చేసిన తొలి బోధనల గురించి మోదీ వివరించారు. ఆశ, ఉద్దేశం గురించి ఆయన మాట్లాడినట్లు తెలిపారు. బౌద్ధమతం మర్యాదను నేర్పిస్తుందని, ప్రజలను ఎలా గౌరవించాలి, పేదలను ఎలా గౌరవించాలి, మహిళలను ఎలా గౌరవించాలి, శాంతి, అహింసను ఎలా గౌరవించాలన్న అంశాలను నేర్పుతుందన్నారు. అందుకే బుద్ధుడి బోధనలు భూగ్రహ సమగ్ర రక్షణకు మేలైన అంశాలన్నారు. బుద్ధుడి ఎనిమిది బోధనలు.. సమాజం, దేశాల పురోగతికి దోహదపడుతుందన్నారు. ఆలోచనలో, ఆచరణలో బుద్ధుడి బోధనలు చాలా సింపుల్‌గా ఉంటాయన్నారు. అసాధారణ సవాళ్లను ఎదుర్కొనే పరిష్కారాలను బుద్ధుడి బోధనలు కల్పిస్తాయన్నారు. గతంలో, ప్రస్తుతం ఆ బోధనలు ఎన్నో పరిష్కారాలను చూపాయని, భవిష్యత్తులో కూడా బుద్ధుడి బోధనలు దిక్సూచీగా ఉంటాయన్నారు. బుద్ధుడి బోధనలు ప్రేరణ కలిగిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# గ్రీన్ ఛాలెంజ్‌ను స్వీకరించి మొక్కలు నాటిన మంత్రి ఎర్రబెల్లి



హైదరాబాద్, జులై 4: విూ పుట్టినరోజును పురస్కరించుకుని మరో మూడు మొక్కలకు జీవం పోస్తే ఎలా ఉంటుందంటూ ఎంపీ సంతోష్‌కుమార్ విసిరిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌ను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్వీకరించారు.

హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లోని తన నివాస ప్రాంగణంలో తన పుట్టినరోజుని పురస్కరించుకుని మంత్రి మూడు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఎంపీ సంతోష్ కుమార్ శ్రీకారం చుట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ దేశంలో ప్రముఖ కార్యక్రమంగా రూపుదిద్దుకుందన్నారు. ప్రకృతి పచ్చదనంతో ప్రజలు, పశుపక్షాదులు పరవశించేలా ఉండాలని అలాంటి వాతావరణం మన చుట్టూ ఏర్పడే వరకు మనమంతా మొక్కలు నాటుతూ వాటిని సంరక్షిస్తుండాలన్నారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతిఒక్కరికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణలో కరోనా కట్టడికి పటిష్ట చర్యలు

## ఢిల్లీ తరవాత ఇక్కడే అత్యధిక ఆస్పత్రుల్లో చికిత్స

## ఆస్పత్రులన్నీ పూర్తి వసతులతో ఉన్నాయి

## తెలంగాణ ప్రజారోగ్య శాఖ డైరెక్టర్ డా. జీ శ్రీనివాసరావు

హైదరాబాద్,జూలై4(ఆర్‌ఎన్‌ఎ): దేశంలో ఢిల్లీ తర్వాత రాష్ట్రంలోనే అత్యధికంగా హోమ్ ఐసోలేషన్‌లో ఉన్నారని తెలంగాణ ప్రజారోగ్య శాఖ డైరెక్టర్ డా. జీ శ్రీనివాసరావు ప్రకటించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఆరు వేల మందికిపైగా హోమ్ ఐసోలేషన్‌లో ఉన్నారని వెల్లడించారు. ఇప్పటివరకు 12 వేల మందికి పైగా హోమ్ ఐసోలేషన్‌లో ఉన్నారని చెప్పారు. తీవ్రత ఎక్కువ ఉన్నవారికి గాంధీ దవాఖానలో చికిత్స అందిస్తున్నామని అన్నారు. అలాగే ఢిల్లీ తరవాత కరోనా చికిత్సకు ఎక్కువ ఆస్పత్రులు హైదరాబాద్‌లోనే ఎక్కువగా ఉన్నాయని అన్నారు. కరోనా బాధితుల కోసం నాలుగు దవాఖానల్లో 2501 పడకలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. నేచర్ క్యూర్, ఆయుర్వేద ఆస్పత్రుల్లోనూ బాధితులకు చికిత్స అందిస్తున్నా మన్నారు. వెయ్యి మందికిపైగా ప్రైవేటు దవాఖానల్లో చికిత్స పొందుతున్నారు. అవసరమైన వారికి టెలిమెడిసిన్ సేవలు, వీడియో కాల్ ద్వారా కూడా వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం మార్చి నెలలోనే ముందు జాగ్రత్తలు చేపట్టిందని, ల్యాబ్‌లు, దవాఖానలు ముందుగానే సిద్ధం చేసిందని తెలిపారు. కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందనడానికి ఇవన్నీ దాఖలాలు అన్నారు. ఇప్పటి వరకు 12 వేల మందిని హోం ఐసోలేషన్ లో ఉంచి చికిత్స అందిస్తున్నామని ఆరోగ్య శాఖ డైరెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతం 6552 మంది ఐసోలేషన్ లో ఉన్నారని, 785 మంది కరోనాతో ఆస్పత్రుల్లో ఉన్నారని చెప్పారు. 246 మంది అనుమానితులు కూడా ఆస్పత్రుల్లో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అన్ లాక్ -2 లో అన్ని ఓపెన్ గా ఉన్నాయని, ఇపుడు ఎక్కువగా కేసులు నమోదు అవుతున్నాయని చెప్పారు. జూన్ నెలలోనే ఎక్కువ కేసులు నమోదు అయ్యాయని శ్రీనివాస్ చెప్పారు. వెంటిలేటర్ అవసరం అయిన వారు చాలా అరుదని డీఎంఈ రమేష్ రెడ్డి చెప్పారు. గాంధీలో ప్రస్తుతం 812 కేసులు ఉంటే అందులో 6 నుంచి 7 మాత్రమే వెంటిలేటర్ అవసరం అవుతోందని ఆయన తెలిపారు. నగరంలో ఆక్సిజన్, జిల్లా ఆస్పత్రుల్లోనూ ఆక్సిజన్ సప్లై పెంచుతున్నామని, ఇటీవల కేసులు భారీగా పెరుగుతున్నాయని, అలాంటి కేసులను ఉస్మానియా, చెస్ట్ అస్పత్రుల్లో చికిత్స అందిస్తున్న రమేష్ చెప్పారు. మరికొన్ని రోజుల్లో అధునాతన పరికరాలను టెస్టింగ్ కోసం అందుబాటులోకి తెస్తున్నామని, ప్రైవేట్ లాబ్స్ లో డేటా సరిగా లేదని గుర్తించామని, ఒక్కో పోర్టల్లో ఒక్కో లాగా అప÷-లోడ్ చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఎక్స్ ఫర్ట్ కమిటీ ప్రైవేట్ లాబ్స్ ఫలితాలను పరిశీలిస్తోందని, కొన్ని లాబ్ లలో సరైన పద్ధతుల్లో పరీక్షలు చేయడం లేదని, అలాంటి వారికి నోటీసులు ఇచ్చామని చెప్పారు.

## చరిత్రలో నేటినిజం



కం॥ ఓటమి గెలిచిన క్రీడా
కారిణిగా తెలుగు వారు గర్వించంగన్
ఓరుగ..నే!.. నుతియించెద
ప్రేరణ నందించునట్టి పీ.వీ.సింధున్!!

( జులై 5 పీ.వీ. సింధు జననం..)



-రాధశ్రీ

సెల్: 9494481210

# 31.9918 కిలోల బంగారం పట్టివేత

## వందేభారత్ విమానాల్లో తరలింపు

జైపూర్,జూలై4(ఆర్‌ఎన్‌ఎ): రాజస్థాన్ లోని జైపూర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అక్రమంగా తరలిస్తున్న 31.9918 కిలోల బంగారాన్ని కస్టమ్స్ అధికారులు సీజ్ చేశారు. వందేభారత్ మిషన్‌లో భాగంగా యూఏఈ, సౌదీఅరేబియా నుంచి వచ్చి రెండు ప్రత్యేక విమానాల్లో 14 మంది ఈ రోజు ఉదయం జైపూర్ విమానాశ్రయానికి చేరుకున్నారు. వారిని తనిఖీ చేయగా అక్రమంగా తరలిస్తున్న మొత్తం 31.9918 కిలోల బంగారం లభించింది. దీని విలువ రూ.15.67 కోట్లు ఉంటుందని అధికారులు వెల్లడించారు. కరోనాతో ప్రపంచ దేశాల్లో చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి తరలించడానికి కేంద్రప్రభుత్వం మే 7న వందేభారత్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇప్పటివరకు మూడు విడతలు పూర్తవగా, ప్రస్తుతం నాలుగో విడత వందేభారత్ మిషన్ కొనసాగుతున్నది. నాలుగో విడత జూలై 3న ప్రారంభమైంది. ఇప్పటివరకు 4.75 లక్షల మంది భారతీయులు ప్రత్యేక విమానాల్లో స్వదేశానికి చేరుకున్నారు. అయితే వస్తూవస్తూ ప్రయాణికులు బంగారం తీసుకుని వచ్చి పట్టుబడడం విశేషం.

# కరోనా భయంతో భిక్కనూరులో దారుణం

## తల్లీకొడుకులను ఊళ్లోకి రాకుండా అడ్డుకున్న గ్రామస్థులు

కామారెడ్డి,జూలై4(ఆర్‌ఎన్‌ఎ): జిల్లాలోని భిక్కనూరు మండలం జంగంపల్లిలో దారుణం చోటు చేసుకుంది. కరోనా భయంతో కామారెడ్డి జిల్లాలో తల్లీకొడుకులను గ్రామస్తులు ఊళ్లోకి రానివ్వకుండా దారుణంగా ప్రవర్తించారు. గ్రామ శివారులో స్కూల్‌లోని ఓ గదిలో ఉండాలని హుకుం జారీ చేశారు. కరోనా రాకున్నా, లక్షణాలు లేకున్నా తల్లీకొడుకులను గ్రామస్తులు కరోనా స్కూలులో ఉంచారు. డెలివరీ అయిన కూతురు, పుట్టిన శిశువుకి కరోనా అని తేలింది. అయితే కూతురు డెలివరీ కోసం ఆసుపత్రికి వెళ్ళి వచ్చినందుకు తల్లి కొడుకులకు కూడా కరోనా వచ్చి ఉంటుందని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోకి రానివ్వకపోవడంతో మూడు రోజుల పాటు తల్లికొడుకు రోడ్లపై బస్టాండ్‌లో పడుకొని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ఘటనపై ఇబ్బందులు పడిన తల్లికొడుకు సుధారాణి, రాకేష్ తీవ్ర మనో ఆవేదనకు గురై సెల్ఫీ వీడియోలు పంపారు. కరోనా కంటే గ్రామస్తుల మానసిక వేధింపులతోనే చనిపోయాలా ఉన్నామని ఆవేదన వ్యక్తం

# సౌదీలో పెరుగుతున్న కరోనా కేసులు

## ఆందోళనలో ప్రజలు

న్యూఢిల్లీ,జూలై4(ఆర్‌ఎన్‌ఎ): సౌదీ అరేబియాలో కరోనా మహమ్మారి విలయతాండవం చేస్తున్నది. రోజురోజుకు కొత్త కేసుల సంఖ్య పెరుగుతూ పోతున్నది. దీంతో ఇప్పటికే ఆ దేశంలో నమోదైన కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 2 లక్షల మార్కును దాటేసింది. శుక్రవారం నమోదైన 4,193 కొత్త కేసులతో కలిపి దేశవ్యాప్తంగా ఇప్పటివరకు ఈ వైరస్ బారినపడినవారి సంఖ్య 2,01,801కి చేరింది. కాగా, మొత్తం కేసులలో

1,40,000 మంది వైరస్ బారి నుంచి పూర్తిగా కోలుకుని ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. మిగతావారు ఆస్పత్రుల్లో, క్వారెంటైన్‌లో ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నారు. సౌదీ అరేబియాలో కరోనా మృతుల సంఖ్య కూడా భారీగానే పెరుగుతున్నది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా కరోనా మృతుల సంఖ్య 1,802కు చేరింది. దేశంలో కరోనా శరవేగంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ఈ ఏడాది హజ్ యాత్రకు పరిమిత సంఖ్యలో మాత్రమే యాత్రికులను అనుమతించనున్నట్లు సౌదీ ప్రభుత్వం ప్రకటించింది. అంతేగాక, హజ్ యాత్రకు వచ్చిన ప్రతి ఒక్కరిని కరోనా పరీక్షలు చేసిన తర్వాతనే అనుమతిస్తామని యాత్ర నిర్వాహకులు తెలిపారు.

# కరోనాపై తొలి హెచ్చరిక చేసింది మేమే

## చైనా కన్నా ముందే అప్రమత్తం చేశాం

## ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడి

## పెరుగుతన్న కోరోనా కేసులు

జెనీవా,జూలై4(ఆర్‌ఎన్‌ఎ): కరోనా వైరస్ మహమ్మారి గురించి తొలి హెచ్చరిక తామే చేసినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. వూహాన్‌లో అల్లకల్లోలం సృష్టించిన ఆ వైరస్ గురించి తొలుత చైనా వెల్లడించ లేదని, ఆ దేశంలో ఉన్న మా సంస్థ ఆఫీసు నుంచి తొలి హెచ్చరిక వచ్చినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొన్నది. వైరస్ నియంత్రణలో డబ్ల్యూహెచ్‌వో విఫలమైనట్లు అగ్రరాజ్యం అమెరికా ఆరోపిస్తున్న నేపథ్యంలో.. ఆ సంస్థ ఈ రకంగా స్పందించింది. ఏప్రిల్ 9వ తేదీన మొదటిసారి డబ్ల్యూహెచ్‌వో.. వైరస్ అంశానికి సంబంధించి డేటాను ప్రకటించింది. అయితే డిసెంబర్ 31న వుహాన్‌లో అనుమానాస్పద కేసులు నమోదు అయినట్లు ఆ జాబితాలో పేర్కొన్నది. కానీ ఎవరూ ఆ అంశాన్ని తొలుత వెల్లడించారో స్పష్టం చేయలేదు. న్యూమోనియా కేసుల గురించి చైనా అధికారులు వెల్లడించారా లేక ఇతర వర్గాల ద్వారా ఈ విషయం బయటపడిందా అన్న అనుమానాలను డబ్ల్యూహెచ్‌వో డైరక్టర్ టెడ్రోస్ క్లియర్ చేయలేదు. ఇదిలావుంటే ప్రపంచవ్యాప్తంగా కరోనా వైరస్ మరింత విస్తరిస్తున్నది. అన్ని దేశాలు క్రమంగా లాక్‌డౌన్ ఎత్తివేయుడం, వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటుండటంతో పాజిటివ్ కేసులు వేగంగా పెరుగు తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా శుక్రవారం ఒక్కరోజే రెండు లక్షలకుపైగా కేసులు నమోదయ్యాయి. దీంతో మొత్తం కరోనా కేసుల సంఖ్య 1,11,90,678కు చేరింది. ఇప్పటివరకు నమోదైన కేసుల్లో 43,63,655 యాక్టివ్ కేసులు ఉండగా, 62,97,910 మంది కోలుకున్నారు. మరో 5,29,113 మంది మరణించారు. అత్యధిక కరోనా కేసుల జాబితాలో అమెరికా



అగ్రస్థానంలో కొనసాగుతున్నది. దేశంలో ఒక్కరోజే 57,683 పాజిటివ్ కేసులు నమోదవగా, 728 మంది కరోనాతో మరణించారు. దీంతో దేశంలో మొత్తం 28,90,588 మంది కరోనా బారినపడ్డారు. ఇందులో 1,32,101 మంది మృతిచెందారు. మరో 15,22,999 కేసులు యాక్టివ్‌గా ఉండగా, 12,35,488 మంది కోలుకునారు. ఇకపోతే బ్రెజిల్‌లో కరోనా విలయతాండవం చేస్తున్నది. దేశంలో నిన్న కొత్తగా 42,223 మంది పాజిటివ్‌లుగా నిర్ధారణ అయ్యారు. దీంతో మొత్తం కేసుల సంఖ్య 15,43,341కి చేరగా, వైరస్ వల్ల 63,254 మంది మృతిచెదారు. రష్యాలో కరోనా మృతులు తక్కువగా ఉన్నప్పటికీ పాజిటివ్ కేసులు మాత్రం పెద్దసంఖ్యలో నమోదవుతున్నాయి. దేశంలో ఇప్పటివరకు 6,67,883 కేసులు నమోదవగా, 9859 మంది బాధితులు మరణించారు. భారత్‌లో శుక్రవారం రికార్డు స్థాయిలో 20 వేల పైచిలుకు కేసులు నమోదయాయ్యి. దీంతో దేశంలో కరోనా బారినపడినవారి సంఖ్య 6,49,889కి చేరింది. ఇందులో 18,669 మంది మృతిచెందారు. స్పెయిన్‌లో 297,625 కేసులు నమోదవగా, 28,385 మంది చనిపోయారు. పెరూలో ఇప్పటవరకు 295,599 కేసులు నమోదవగా, ఈ వైరస్ వల్ల 10,226 మంది బాధితులు మృతిచెందారు. చిలీలో 2,88,089 మంది కరోనా బారినపడగా, 6051 మంది మరణించారు. యూకేలో కరోనా కేసులు 2,84,1 ఓ76కు చేరగా, 44331 మంది కరోనాతో మృతిచెందారు. మెక్సికోలో ప్రతిరోజు ఆరువేలకు పైచిలుకు కేసులు నమోదవడతుండటంతో కరోనా కేసుల సంఖ్య వేగంగా పెరుగుతున్నది. దీంతో దేశంలో మొత్తం కరోనా కేసులు సంఖ్య 2,45,251కి చేరింది. దేశంలో నిన్న 654 మంది చనిపోవడంతో మొతం మరణాలు 29,843కు పెరిగాయి.

# కరోనాతో నిర్మాత పోకూరి రామారావు మృతి

## ఎపి మాజీమంత్రి మాణిక్యాల రావుకు పాజిటివ్

## పలువురు టివి నటులకు కరోనా సోకడంతో ఆందోళన

హైదరాబాద్,జూలై4(ఆర్‌ఎన్‌ఎ): దేశంలో రోజురోజుకూ కరోనా కేసులు పెరగడమే కాదు.. మరణాల సంఖ్య కూడా పెరిగిపోతుంది. సామాన్య ప్రజలు నుంచి సెలబ్రిటీ వరకు కరోనా బారిన పడుతున్నారు. తాజాగా ప్రముఖ టాలీవుడ్ నిర్మాత పోకూరి రామారావు (64) కరోనా బారిన పడి కన్నుమూశారు. ఇటీవల పోకూరి రామారావుకు కరోనా పాజిటివ్ వచ్చింది. దీంతో గత కొన్నిరోజులుగా హైదరాబాద్ కాంటినెంటల్ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. అయితే క్రమంగా ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో

శనివారం ఉదయం 9 గంటలకు తుదిశ్వాస విడిచారు. ప్రముఖ నిర్మాణ సంస్థ ఈతరం ఫిలింస్ అధినేత పోకూరి బాబూరావు సోదరుడే పోకూరి రామారావు. ఈ తరం ఫిలింస్ బ్యానర్‌లో రూపొందిన పలు చిత్రాలకు ఆయన సమర్పకుడిగా వ్యవహరించారు. పోకూరి రామారావు మరణవార్త తెలిసి పలువురు సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, బీజేపీ నేత పైడికొండల మాణిక్యాల రావుకు కరోనా నిర్ధారణ అయ్యింది. కరోనా సోకితే ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. తప్పనిసరిగా భౌతిక దూరం పాటించాలని సూచించారు. వీలైనంత వరకు ఇతరులతో కలిసి కారులో ప్రయాణించకూడదని వీడియో సందేశంలో పేర్కొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం ఎమ్మెల్యేగా మాణిక్యాలరావు పనిచేశారు. తాడేపల్లి గూడెం మున్సిపాలిటీ మాజీ చైర్మన్‌కు కరోనా వచ్చిందని, ఆ విషయం తెలియక ఆయన కారులో ప్రయాణించడంతో తనకు కరోనా సోకి ఉండొచ్చని చెప్పారు. ప్రస్తుతం ఆయన క్వారంటైన్‌లో ఉంటూ చికిత్స పొందుతున్నారు. ఇకపోతే బుల్లితెరలోనూ కరోనా కలకలం రేపుతుంది. ఇప్పటికే ప్రభాకర్, రాజశేఖర్, నవ్యలకి కరోనా వైరస్ సోకగా, తాజాగా టీవీ నటుడు సాక్షి శివ ప్రాణాంతక వైరస్ బారిన పడ్డాడు. అక్క మొగుడు, నెంబర్ 1 కోడలు, మౌనరాగం సీరియల్స్ వంటి సీరియల్స్‌లో నటిస్తున్న శివకు కరోనా పాజిటివ్ అని తెలియగానే ఆయనతో నటించిన నటీనటులలో భయాందోళనలు నెలకొన్నాయి. కరోనా గైడ్ లైన్స్ పాటిస్తూ షూటింగ్స్ చేస్తున్నప్పటికీ, కేసులు వస్తుండడం అందరిలో ఆందోళన కలిగిస్తుంది.

# జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు

గజ్వేల్,జూలై4(ఆర్‌ఎన్‌ఎ): జల్సాలకు అలవాటు పడిన నలుగురు యువకులు సులువుగా డబ్బు సంపాదించాలని చోరీ బాట పట్టారు.

తపథకం ప్రకారం రెండు సార్లు ప్రయత్నించి విఫలమయ్యారు. మూడోసారి ఎలాగైనా డబ్బు దొంగిలించాలని పక్కా ప్రణాళిక రూపొందించుకొని ఓ ఏటీఎం మిషన్‌నే ఎత్తుకెళ్లారు. గజ్వేల్‌లో అనుమానాస్పదంగా తిరుగుతూ గస్తీ నిర్వహిస్తున్న పోలీసులకు శుక్రవారం పట్టుబడ్డారు. గజ్వేల్ మున్సిపాలిటీ పరిధి ప్రజ్ఞాపూర్ చౌరస్తా జగదేవ్‌పూర్ రోడ్డులో ఉన్న ఏటీఎం మిషన్‌ను ఎత్తుకెళ్లేందుకు యత్నించారు. అయితే వెంటనే పోలీసులకు పట్టుబడక తప్పలేదు.




జన్మదినాన్ని పురస్కరించుకుని మంత్రి ఎర్రబెల్లిని అభినందించిన మంత్రి కెటిఆర్

# ఎర్రబెల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్ కవిత

## జిల్లా నాయకులు పలువురు అభినందనలు

## పుట్టినరోజు మొక్కలు నాటి ఆదర్శంగా నిలిచిన మంత్రి

హైదరాబాద్,జూలై4(ఆర్‌ఎన్‌ఎ): రాష్ట్ర పంచాయితీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెలి దయాకర్ రావు జన్మదినం సందర్భంగా శనివారం ఐటీ, మున్సిపల్‌శాఖ మంత్రి కె.తారక రామారావు శుభాకాంక్షలు చెప్పారు. మరిన్నిపుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా మంత్రి ఎర్రబెల్లికి మాజీ ఎంపీ కవిత కూడా ఫోన్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలోని తన ఆయన నివాసానికి వచ్చిన ఎంపి మాలోతు కవిత, ఎమ్మెల్యేలు శంకర్‌నాయక్, ఆరూరి రమేశ్, మాజీ మంత్రి డిఎస్ రెడ్యానాయక్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కరోనా వ్యాప్తి నేపథ్యంలో అత్యంత నిరాడంబరంగా మంత్రి ఎర్రబెల్లి తన పుట్టిన రోజును జరుపుకున్నారు. వేడుకలు, కేక్‌కటింగ్‌లు, ఆర్భాటాలకు దూరంగా తన పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. ఇప్పటికే తన పుట్టిన రోజు సందర్భంగా ఎవరూ తనను కలువడానికి రావద్దని, పార్టీకార్యకర్తలుకానీ, అభిమానులు కానీ తనపై ఉన్న అభిమానాన్ని చూపించుకోవడానికి కనీసం ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. మంత్రి పిలుపు మేరకు ఆయన నియోజక వర్గంలోని పాలకుర్తిలో లక్షమొక్కలు నాటేలా కార్యక్రమాలు చేపట్టారు. ఒక్కో గ్రామంలో పార్టీ శ్రేణులు, అభిమానులు 500లకు మించి మొక్కలు నాటుతున్నారు. నియోజక వర్గం వ్యాప్తంగా ప్రతి గ్రామంలో విరివిగా మొక్కలు నాటడంపై మంత్రి ఎర్రబెల్లి సంతోషం వ్యక్తం చేశారు. మొక్కలు నాటి ప్రజలు,

మొక్కలు బహుమతిగా ఇస్తూ ప్రజా ప్రతినిధులు మంత్రి ఎర్రబెల్లికి వినూత్నంగా శుభాకాంక్షలు చెప్పారు.

# ఎంపి రఘురామ కృష్ణంరాజుపై వేటేయండి

## స్పీకర్ ఓం బిర్లకు వినతిపత్రిం ఇచ్చిన వైకాపా బృందం
## ఆయనకు నైతికత లేదన్న విజయసాయి
## రాజీనామా చేసి ఎన్నికలకు వెళితే తెలుస్తుందని వ్యాఖ్య

న్యూఢిల్లీ,జులై 4(ఆర్ఎన్ఎ): ఎంపీ రఘురామ కృష్ణంరాజుపై అనర్హత వేటు వేయాలంటూ స్పీకర్‌ను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీల బృందం కోరింది. దీనిలో భాగంగా.. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను ఈ బృందదం శుక్రవారం కలిసింది. నరసాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ రఘురామ కృష్ణంరాజు ఎపిసోడ్ ఎన్నో మలుపుల తర్వాత క్లైమాక్స్‌కి చేరినట్టే కనిపిస్తోంది. రఘురామ కృష్ణంరాజు వ్యాఖ్యలు, పార్టీ షోకాజ్ నోటీసుకు ఆయన ఇచ్చిన పొంతనలేని సమాధానం.. ఆయన వ్యవహారశైలి.. ఇలా.. అన్నింటి పై సీరియస్‌గా ఉన్న వైసీపీ అధిష్టానం.. చివరకు వేటు వేయాలనే నిర్ణయానికి వచ్చింది. విజయసాయిరెడ్డి నేతృత్వంలో ఎంపీలు మిథున్‌రెడ్డి, కృష్ణదేవరాయ, మార్గాని భరత్, నందిగం సురేష్.. లోక్‌సభ స్పీకర్‌ను కలిసినవారిలో ఉన్నారు. రఘురామకృష్ణంరాజు.. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని.. ఆయనపై అనర్హత వేటు వేయాల్సిందిగా స్పీకర్‌ను కోరినట్టుగా తెలుస్తోంది. వైసీపీ వ్యూహం ప్రకారం..

రఘురామకృష్ణంరాజును పార్టీ నుంచి బహిష్కరించకుండా.. లోక్‌సభ సభ్యత్వం రద్దు చేయించడమే టార్గెట్‌గా పెట్టుకున్నట్టు తెలుస్తోంది. వైసీపీ వ్యూహం ఫలిస్తే మాత్రం స్టోరీ క్లైమాక్స్‌కు చేరినట్టే.. మరోవైపు..

ఇప్పటికే ఢిల్లీ వెళ్లి.. కేంద్ర ప్రభుత్వంలోని బీజేపీ పెద్దలను రఘురామకృష్ణంరాజు కలిశారు. ఆయన బీజేపీలో చేరతారనే ప్రచారం కూడా సాగుతోంది. అనంతరం మీడియాతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ ఎంపీ రఘురామకృష్ణంరాజు నైతిక విలువలు కోల్పోయారని వ్యాఖ్యానించారు. రఘురామకృష్ణంరాజు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని తెలిపారు. ఎంపీ రఘురామకృష్ణంరాజుపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఫిర్యాదు చేసిన అనంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీల బృందం మీడియాతో మాట్లాడింది. రఘురామకృష్ణంరాజుపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేశామని వెల్లడించారు. రఘురామకృష్ణంరాజుపై చర్యలు తీసుకుంటామని స్పీకర్ హామీ ఇచ్చారు. వైఎస్సార్‌సీపీలో ఉంటూనే ప్రతిపక్షాలతో మంతనాలు జరుపుతూ రఘురామకృష్ణంరాజు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని అన్నారు. పార్టీ నేతలను దూషిస్తూ ప్రతిపక్షాలతో లాలూచీపడినట్లుగా ప్రవర్తించారు. ఆయనకు ఏమైనా అనుమానాలుంటే పార్టీ అంతర్గత సమావేశాల్లో చర్చించి ఉండాల్సింది. ఇబ్బందులు ఏమైనా ఉంటే పార్టీ అధ్యక్షుడికి తెలియజేయాలి. పార్టీ నియమావళి, క్రమశిక్షణను ఉల్లంఘిస్తూ రఘురామకృష్ణంరాజు వ్యాఖ్యలున్నాయి. ఊహాజనితమైన విషయాలను ఊహించుకుని దిగజారుడు వ్యాఖ్యలు చేశారు. ఏ పార్టీ తరపున ఎంపీగా ఉన్నారో ఆ పార్టీపైనే ఆరోపణలు చేస్తున్నారు. ఏవో లాభాలను ఆశించే ఇతర పార్టీలకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు. మనసా, వాచా అతను వైఎస్సార్‌సీపీతో లేరు. స్వపక్షంలో విపక్షంలా రఘురామకృష్ణంరాజు వ్యవహరించారని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఘురామకృష్ణంరాజుకు సీఎం వైఎస్ జగన్ అధిక ప్రాధాన్యం ఇచ్చారని ఎంపీ మిథున్‌రెడ్డి తెలిపారు. టీటీడీ వివాదంపై చైర్మన్‌తో గానీ, ఈఓతోగానీ రఘురామకృష్ణంరాజు చర్చించనిదే... టీటీడీ భూముల అమ్మకాలు జరిగిపోయినట్లుగా మాట్లాడటం దురదృష్టకరమని అన్నారు. ఆయన ఇచ్చిన వివరణలో నిజాయితీ లేదని ఎంపీ మిథున్‌రెడ్డి స్పష్టం చేశారు. రఘురామకృష్ణంరాజు కుంటిసాకులు మానుకోవాలని ఎంపీ నందిగం సురేష్ అన్నారు. ధైర్యం ఉంటే రాజీనామా చేసి ఎన్నికలకు వెళ్లాలని సవాల్ చేశారు. రాబోయే ఉపఎన్నికల్లో ఎవరి ఫొటోకు వ్యాల్యూ ఉందో తెలుస్తుందని ఎంపీ మార్గాని భరత్ అన్నారు. ఆయన మాట్లాడుతూ.. మీ పిల్లలు ఇంగ్లీష్ మీడియంలో చదవాలి. బడుగు బలహీన వర్గాల ప్రజలు తెలుగు మీడియంలో చదవాలా?'అని ఎంపీ భరత్ రఘురామకృష్ణంరాజును ప్రశ్నించారు.



పెంచిన పెట్రలో ధరలను తగ్గించాలంటూ కరీంనగర్ మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించిన కాంగ్రెస్ కార్యకర్తలు

# దొడ్డి కొమురయ్య ఆశయాలు నెరవేరుస్తున్న కెసిఆర్

## వర్దంతి సందర్భంగా నివాళి అర్పించిన ఎమ్మెల్యేలు

నల్లగొండ,జూలై 4(ఆర్ఎన్ఎ): తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా అధికార పార్టీ నేతలు ఆయనకు గనంగా నివాళి అర్పించారు. దొడ్డి కొమురయ్య వర్థంతి వేడుకలను నల్లగొండలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని హైదరాబాద్ రోడ్‌లో ఉన్న దొడ్డి కొమురయ్య విగ్రహానికి ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, నోముల నర్సింహయ్య పూలమాలలేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు స్పందిస్తూ... దొడ్డి కొమురయ్య ఆశయాలను ముందుకు తీసుకుపోతూ సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారన్నారు. రైతుల కష్టాలను దూరం చేసేందుకు నాడు కొమురయ్య పోరాటం చేశారన్నారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ తీసుకుంటున్న చర్యలతో రైతాంగం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు గోవర్దన్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి, వైస్ చైర్మన్ రమేష్ గౌడ్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పంకజ్ యాదవ్, పలువురు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్‌ఛాలెంజ్‌లో మొక్కలు నాటిన అల్లు శిరీష్



.గ్రీన్ ఛాలెంజ్‌లో భాగంగా తన పెరట్లో మొక్కలు నాటిన నటుడు అల్లు శిరీష్

హైదరాబాద్జూలై 4(ఆర్ఎన్ఎ): రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మంచి స్పందన వస్తోంది. ఈ ఛాలెంజ్‌ని సినీ, రాజకీయ ప్రముఖులు స్వీకరిస్తూ మొక్కల నాటుతున్నారు. పర్యావరణాన్ని కాపాడుకుంటూ భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించాలనే లక్ష్యంతో సాగిపోతున్న ఈ గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌ని తాజాగా అల్లు శిరీష్ స్వీకరించారు. విశ్వక్ సేన్ ఇచ్చిన ఛాలెంజ్‌ని స్వీకరించిన అల్లు శిరీష్ తన పెరడులో మూడు మొక్కలు నాటారు. ఆ తర్వాత వాటికి నీళ్ళు పట్టారు. ఈ ఛాలెంజ్‌ని తన మేనల్లుడు, మేనకోడళ్ళు అర్నవ్, అన్విత, సమారా, నివృత్తికి విసిరారు. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి ఈ ఛాలెంజ్‌ని వారికి విసిరానని శిరీష్ పేర్కొన్నాడు. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి కోసం చేపట్టిన కార్యక్రమంలో తనని భాగస్వామ్యం చేసినందుకు ఎంపీ సంతోష్ కుమార్‌కి శిరీష్ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రత్యేక ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లను ఏర్పాటు చేయండి

## –నాబార్డ్ జిఎంకు మంత్రి కెటిఆర్ ప్రతిపాదనలు

హైదరాబాద్,జులై 4(ఆర్ఎన్ఎ): ప్రత్యేక ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ల ఏర్పాటుకు నాబార్డ్ ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని మంత్రి కెటిఆర్ కోరారు. నాబార్డ్‌జీఎం వై.కే.రావుతో రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉండేందుకు నాబార్డుకు ఉన్న అవకాశాలను మంత్రి వివరించారు. ప్రస్తుతం వస్తున్న వ్యవసాయోత్పత్తుల విప్లవం వలన రాష్ట్రంలో ప్రత్యేక ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ల ఏర్పాటుకు అవకాశం ఉందని మంత్రి అన్నారు. ఐటీ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి ఇంటర్నెట్ అందించే లక్ష్యంతో తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ మౌలిక సదుపాయాల ఏర్పాటుకు వీలు కలుగుతుందన్నారు. తద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయరంగంలో అద్భుతమైన మార్పులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ ఫైబర్ గ్రిడ్‌కు రుణసాయం అందించే అంశాన్ని పరిశీలించాలని కోరారు. నాబార్డు పాడి పశువుల అభివృద్ధి కార్యక్రమాన్ని మరింతగా విస్తరించాలన్నారు. అదేవిధంగా ప్రాథమిక వ్యవసాయ సొసైటీలు నిర్మిస్తున్న గోడౌన్‌లకు మంత్రి నాబార్డ్ సాయాన్ని కోరారు. మంత్రి సూచనలు, విజ్ఞప్తులపై నాబార్డ్ సానుకూలంగా స్పందించింది. సమావేశంలో ఆర్థికమంత్రి హరీష్ రావు, ఐటి సెక్రటరీ జయేశ్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.

# కరోనా నుంచి ఉద్యోగులకు రక్షణ కల్పించాలి

## అధికారులకు ఉద్యోగ జెఎసి వినతి

హైదరాబాద్,జులై4(ఆర్ఎన్ఎ): కోవిడ్ బారిన పడుతున్న ఉద్యోగులకు తగిన రక్షణ కల్పించాలని కోరుతూ ఉన్నతాధికారులకు ఉద్యోగుల జేఏసీ మెమోరాండం సమర్పించింది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉద్యోగులు తమ ప్రాణాలను పణంగా పెట్టి కరోనా విధులు నిర్వర్తిస్తున్నారని జేఏసీ నేతలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. రోజురోజుకు కరోనా కేసులు పెరుగుతున్న సందర్భంలో ప్రజల మధ్యన విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు ఆందోళనకు గురవుఅవుతున్నారన్నారు. కోవిడ్ బారిన పడిన ఉద్యోగులకు వైద్యసేవలను ఈహెచ్ఎస్ కింద అందించాలని కోరారు. కరోనా వైద్యసేవలు అందిస్తోన్న ఉద్యోగులకు ప్రత్యేక సెలవు మంజూరు చేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయం దగ్గర టెంపరేచర్ రికార్డ్ చేయడం, మాస్కులు ధరించిన వారినే లోనికి అనుమతించడం, శానిటైజర్లు తప్పనిసరిగ వినియోగించడం వంటి చర్యలను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి వారం కార్యాలయ ఆవరణలో సోడియం హైపోక్లోరైడ్ ద్రావణం పిచికారి చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులందరికి ఉచితంగా కరోనా టెస్టులు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. జేఏసీ నేతలు కారం రవీందర్ రెడ్డి, మమత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాలువలకు కాకపోతే మనుషులకు గండి పడతదా?

## –కాంగ్రెస్ విమర్శలపై మండిపడ్డ మంత్రి శ్రీనివాసగౌడ్

హైదరాబాద్,జులై 3(ఆర్ఎన్ఎ): కాలువలకు గండి పడితే జరగరానిది జరిగినట్లు విపక్ష నేతలు రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. చెరువులు, కాలువలకు గండి పడకపోతే మనుషులకు పడతాయా అని ప్రశ్నించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. 'మీరు ప్రాజెక్టులు కట్టలేదు.. నీరు రాలేదు కాబట్టే గండ్లు పడలేదు.. గండ్లు పడితే పూడుస్తారు. మళ్లీ నీళ్లు ఇస్తారు.. ఎందుకు రాద్ధాంతం?' అని విపక్ష నేతలపై ఫైర్ అయ్యారు. అప్పుడప్పుడు వచ్చే రామ్ మాధవ్ కూడా సగం ప్రాజెక్టు అంటూ విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపిస్తామంటూ రామ్ మాధవ్ చేసిన వ్యాఖ్యలపైనా మంత్రి శ్రీనివాస్ తీవ్రంగా స్పందించారు. ఇంటికి పంపిస్తామని భయపెడుతున్నారా అని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ వల్లే పాలమూరు ప్రాజెక్టు నిర్మాణంలో ఆలస్యం చోటుచేసుకుందని మంత్రి పేర్కొన్నారు.

# గుండెపోటుతో డిఎస్పీ మృతి

హైదరాబాద్,జులై 3(ఆర్ఎన్ఎ): హైదరాబాద్ నగరంలో గుండెపోటుతో మరో డీఎస్పీ మృతి చెందారు. ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌లో డీఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న రాజేంద్ర కులకర్ణి శుక్రవారం గుండెపోటుతో చనిపోయారు. కులకర్ణి 1995 బ్యాచ్‌కు చెందిన అధికారి. కాగా, కొద్ది రోజుల క్రితం అదే బ్యాచ్‌కు చెందిన ఏసీబీ డీఎస్పీ ప్రతాప్ గుండె పోటుతో మృతి చెందారు. కొద్ది రోజుల వ్యవధిలోనే మరొక డీఎస్పీ మృతి చెందడంతో డిపార్ట్‌మెంట్‌లో విషాద చాయలు అలముకున్నాయి.

# కందులు,బియ్యం దిగుమతులను కట్టడి చేయాలి

## దీంతో దేశీయ రైతులకు తీరని అన్యాయం
## ధరలు తక్కాలంటే విధానాలు సమీక్షించాలి
## కేంద్రానికి ఆర్థికమంత్రి హరీష్ రావు సూచన

సంగారెడ్డి,జూలై4(నేటినిజం ప్రతినిధి): ఎగుమతి,దిగుమతుల విధానాన్ని కేంద్ర ప్రభుత్వం సమీక్షించాలని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. రైతులకు నష్టం కలిగే ఈ పాలసీపై కేంద్రం సమీక్ష చేయాలన్నారు. సంగారెడ్డి జిల్లా కంకోల్ మండలంలో రైతు వేదిక నిర్మాణానికి మంత్రి నేడు శంకుస్థాపన చేశారు. అంతకుక్రితం పల్లెప్రగతిలో భాగంగా రాయికోడ్ మండలం సంగాపూర్ గ్రామంలో నిర్మించిన వైకుంఠదామం, డంపింగ్ యార్డ్, మినీ గా÷-డ్గ÷న్, చిల్డ్రన్స్ పార్క్‌ను మంత్రి ప్రారంభించారు. హరితహారంలో భాగంగా పార్క్‌లో మొక్కలు నాటారు. రైతు వేదిక నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం మంత్రి మాట్లాడుతూ... రైతు వేదికకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. రైతులు సంఘటితంగా ఉండాలని సీఎం ఆలోచన అన్నారు. అందుకే రైతు వేదికల నిర్మాణాన్ని టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. రైతు వేదికల ద్వారా రైతులంతా ఒక దగ్గర కూర్చుని ఏ పంట వేయాలి? ఎక్కడ, ఏ ధరకు పంటను అమ్ముకోవచ్చు వంటి సమాలోచనలు చేయొచ్చన్నారు. ఈ క్రమంలో వ్యవసాయ అధికారులు రైతులకు సాహాయం చేస్తారన్నారు. రైతు కోసం ఆలోచిస్తున్న ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. కేంద్రం ఎగుమతులు, దిగుమతుల విధానాన్ని సమీక్షించాలని మంత్రి హరీశ్ అన్నారు. కేంద్రం కందులను ఆఫ్రికా నుంచి ఇబ్బడిముబ్బడిగా దిగుమతి చేసుకుంటోందన్నారు. ఇక్కడి రైతులకు లాభం జరగాలంటే, మంచి ధర రావలంటే కేంద్రం కందులను దిగుమతి చేసుకోవడం నిలిపివేయాలన్నారు. ఉల్లిగడ్డ, ఆలుగడ్డ ధర పెరిగితే ఎగుమతి బంద్ చేస్తారు. ఇది సరికాదన్నారు. ధర పెరగడం వల్లే రైతుకు లాభం అన్నారు. కందులు, బియ్యం బయటి దేశాల నుంచి తెస్తే ఇక్కడి రైతుల పరిస్థితి ఏంటో ఆలోచించాలన్నారు. ఇలాంటి ప్రభుత్వ విధానాల వల్లే నష్టం జరుగుతోందన్నారు. మధ్యతరగతి ప్రజానీకానికి సాయం చేయాలంటే రైతు వద్ద కొని రాయితీతో అందజేయాలన్నారు. పత్తిని సీసీఐ కొనుగోలు చేస్తుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తి ధర పెరిగితే అది సీసీఐకి లాభం. కానీ రైతుకు మాత్రం ఏ లాభం జరగడం లేదన్నారు. లాభాన్ని కూడా రైతుకు పంచాల్సిన బాధ్యత సీసీఐపైన, కేంద్ర ప్రభుత్వంపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, జెడ్పీటీసీ మీనాక్షి, జడ్పీటీసీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, కలెక్టర్ హనుమంతరావు, మండల ఉపాధ్యక్షులు బాబు పటేల్ పాల్గొన్నారు.

# రౌడీయిజంపై ఉక్కుపాదానికి రంగం సిద్ధం

## భూ కబ్జాదారులకు పరుగులు
## రౌడీ షీటర్ల నివేదిక తయారు చేయండి
## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే
## పోలీసు అధికారులతో ఎస్పి వీడియో కాన్ఫరెన్స్



వేములవాడ, రాజన్న సిరిసిల్ల, జులై 4 (నేటినిజం ప్రతినిధి):రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇకపై రౌడీయిజం, భూకబ్జాలు అనే మాటనే వినపడకుండా చేయాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తున్నారు. దీనికోసం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్ల నివేదికతో పాటు మారిన వారి వివరాలను పూర్తిస్థాయిలో తనకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ఆదేశించినట్లు తెలిసింది. దీనిలో భాగంగానే జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే జిల్లాలోని పోలీసు అధికారులు అందరితో ఎస్పీ కార్యాలయం నుండి శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాగా ఈ విషయం తెలుసుకున్న పలువురు భూ కబ్జాదారులు ఆయా నియోజకవర్గాల్లో నాయకుల వద్దకు పరుగులు పెడుతున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఎస్పీ ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని ఆదేశించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగినా, సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కొత్తగా రౌడీషీట్స్ తెరవాలని ఆదేశించారు. అదేవిధంగా ఎలాంటి క్రిమినల్ కేసులలో లేకుండా ఎక్కువ కాలం రౌడీషీట్లు ఉన్నవారి జాబితాను తయారు చేసి తమ కార్యాలయానికి పంపించవలసిందిగా సూచించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న రౌడీషీటర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. దోపిడీ, భూ కబ్జా చేసే వాళ్లని నియంత్రణ చేయాలని అన్నారు. క్రియాశీలకంగా వ్యవహరించి వారిని కట్టడి చేయాలని చెప్పారు. ఇటువంటి వారిపై గ్యాంగ్ ఫైల్స్ ఓపెన్ చేయాలని చెప్పారు. అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో సీసీ టీవీ కెమెరాలు నిరంతరం పనిచేసే విధంగా ఎప్పటికప్పుడు పోలీసు అధికారులంతా శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని అన్నారు. వివిధ కేసుల తో సంబంధం ఉన్న వ్యక్తులను అరెస్టు చేయడంలో ఎలాంటి ఆలస్యం చేయరాదని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు సిరిసిల్ల, వేములవాడ డిఎస్పీలు చంద్రశేఖర్, చంద్రకాంత్, సి.ఐ లు ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు కలిసి ఉండాలంటూ విద్యార్థి ఆత్మహత్య

హైదరాబాద్,జూలై 4(ఆర్ఎన్ఎ): నగరంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. తల్లిదండ్రులు కలిసుండాలని లేఖ రాసి బీబీఏ చదివే ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సంజీవ్ రెడ్డి, హేమలత దంపతులకు ఆకాష్ రెడ్డి (20) అనే కొడుకు ఉంటున్నాడు. ఆకాష్ రెడ్డి ప్రస్తుతం బ్యాచ్‌లర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బీబీఏ) చదువుతున్నాడు. అయితే కుటుంబ కలహాల కారణంగా తల్లిదండ్రులు వేర్వేరుగా ఉంటున్నారు. ఈ తరుణంలో ఆకాష్ రెడ్డి దీనిపై తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. ఈ తరుణంలో అమ్మ, నాన్నలు కలిసుండాలని సూసైడ్ నోట్ రాసి ఆకాష్ రెడ్డి (20) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే తన కుమారుడి మరణానికి భర్త సంజీవ్ రెడ్డితో పాటు బంధువులపై అనుమానం వ్యక్తం చేస్తూ తల్లి హేమలత నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# తయారీ రంగానికి మరింత ప్రోత్సాహం

## సీఐఏ ఆధ్వర్యంలో జరిగిన వెబినార్‌లో మంత్రి కేటీఆర్

హైదరాబాద్,జూలై 4(ఆర్ఎన్ఎ): స్వదేశీ తయారీ రంగానికి మరింత ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. అన్ని రంగాలపై కొవిడ్ ప్రభావం పడిందన్న మంత్రి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే పనులు కొనసాగుతున్నట్లు చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి ప్రాధాన్య తలుగా ప్రభుత్వ పాలన కొనసాగుతోం దన్నాం. సీఐఏ ఆధ్వర్యంలో జరిగిన వెబినార్‌లో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే సీఐఏకు అన్ని విధాలుగా అండగా నిలుస్తామన్నారు. ఇప్పటికే కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ తయారీకి ప్రత్యేక పార్కు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోడ్లు, సాగునీటి ప్రాజెక్టులు సహా పలు నిర్మాణాలతో సీఐఏకు అవకాశాలు ఉన్నాయన్నారు. ఎక్స్‌కాన్ వంటి కార్యక్రమాలను సీఐఏ హైదరాబాద్‌లో నిర్వహించాలని కోరారు. సవాళ్లు, అవకాశాలపై సీఐఏ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మౌలిక వసతుల ప్రాజెక్టులను సీఐఏ అభినందించింది. మౌలిక వసతుల కల్పనలో తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొంది.

# కంటోన్మెట్‌లో ఆక్రమణలు సహించం

## –హెచ్చరించిన మంత్రి తలసాని

హైదరాబాద్,జూలై 4(ఆర్ఎన్ఎ): నగరంలోని కంటోన్మెంట్ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. కంటోన్మెంట్ అభివృద్ధిపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. మంత్రి మల్లారెడ్డితో కలిసి ఆయన కంటోన్మెంట్ ప్రాంతంలో పర్యటించారు. కంటోన్మెట్ ప్రాంతంలో కూడా సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తున్నామని వెల్లడించారు. కంటోన్మెంట్‌కు నెలకు రూ. 10 కోట్లు ఇచ్చేలా, తాగునీటికి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నా మన్నారు. బోర్డు, వార్డు సభ్యులు ప్రజల మధ్య ఉంటూ వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని సూచించారు. కంటోన్మెంట్‌లో రెవెన్యూ పెంచుకునే దిశగా అధికారులు దృష్టిసారించాలని ఆదేశించారు. కంటోన్మెట్ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంటుందని మంత్రి మల్లారెడ్డి అన్నారు. ఈ ప్రాంత సమస్యలపై తాను ఎంపీగా ఉన్నప్పుడు పార్లమెంటులో పోరాడానని చెప్పారు. కంటోన్మెంట్‌లోని ప్రతి వార్డుకు ప్రత్యేకంగా నిధులు ఇస్తున్నామని వెల్లడించారు. కంటోన్మెంట్‌పై సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ప్రత్యేక దృష్టిపెట్టారని తెలిపారు.

# వంతెన పనులు పూర్తి చేయండి సార్

## జిల్లా కలెక్టర్‌కు రైతుల విన్నపం



వేములవాడ, రాజన్న సిరిసిల్ల, జులై 4 (నేటినిజం ప్రతినిధి):వేములవాడ రూరల్ మండలం నూకలమర్రికి, ఊరవాని కుంటకు వెళ్లే దారిలోని కాలువపై వంతెన నిర్మాణం పూర్తి చేయాలని నూకలమర్రి గ్రామ రైతులు శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా యువజన సంఘాల జిల్లా అధ్యక్షుడు సామినేని బాలు మాట్లాడుతూ 2012 లో ఎల్లంపల్లి కాలువ అధికారులు డి 8 వద్ద నుండి పెద్ద కాల్వ నుండి నూకలమర్రి మీదుగా ఎదురుగట్ల కు వెల్లే పిల్ల కాల్వ నూకలమర్రి మాదరి వాడ మీద వంతెన లేక రైతులకు అనేక ఇబ్బందులు పడుతున్న రని, అధికారుల నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారు వెంటనే ఈ స్థలంలో రాక పోకలకీ వంతెన నిర్మించాలని రైతుల తరపున ఆయన కోరారు.

# పేదలందరికి ఉచిత బియ్యం పంపిణీ చేస్తాం

## కేంద్ర బియ్యానికి తోడు 5కిలోలు అదనంగా ఇస్తాం
## నేటినుంచే పంపిణీ చేస్తామన్న మంత్రి గంగుల

కరీంనగర్,జూలై4(నేటినిజం ప్రతినిధి): ఆహార భద్రత కార్డులు ఉన్నవారికే కేంద్రం బియ్యం ఇవ్వనుందని, అయితే పేదలకు కూడా బియ్యం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి గంగుల కమలాకర్ ప్రకటించారు. రాష్ట్రంలో సుమారు 87 లక్షల ఆహార భద్రత కార్డులున్నాయని వెల్లడించారు. ప్రభుత్వ నిర్ణయంతో 2.79 కోట్ల మంది పేదలకు లబ్ది చేకూరుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 5 కిలోలకుతోడు అదనంగా మరో 5 కిలోల బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. నవంబర్ వరకు ఒక్కొక్కరికి 10 కిలోల చొప్పున బియ్యం ఇస్తామని అన్నారు. రేపటి నుంచి పేదలకు బియ్యం పంపిణీ ప్రారంభిస్తామని చెప్పారు. కరోనా నేపథ్యంలో గత ఏప్రిల్ నెల నుంచి రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పన్నెండు కిలోల చొప్పున ప్రభుత్వం పంపిణీ చేస్తున్నది. తన పుట్టిన రోజును పురస్కరించుకుని మేయర్ సునీల్‌రావుతో కలిసి కరీంనగర్‌లోని క్రీడా పాఠశాలలో హరితహారం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి నీళ్లు పోశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, పచ్చదనానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

స్మార్ట్‌సిటీ పనులతో నగరాన్ని సర్వాంగా సుందరంగా తీర్చిదిద్దుతామని మేయర్ వై సునీల్‌రావు స్పష్టం చేశారు. గతంలో మంజూరైన రూ. 280 కోట్లతో చేపడుతున్న స్మార్ట్ సిటీ పనులను వచ్చే రెండు, మూడు నెలల్లో పూర్తి చేసేలా ర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన స్మార్ట్‌సిటీ బోర్డు సమావేశంలో రూ. 650 కోట్లతో అభివృద్ధి పనులకు తీర్మానం చేశామన్నారు. ఈ పనులకు సంబంధించిన డీపీఆర్ తయారు చేసినట్లు తెలిపారు. త్వరలోనే టెండర్ ప్రక్రియ ప్రారంభించి పనులు చేపడుతామన్నారు. నగరంలో ఇప్పటి వరకు ప్రారంభించిన స్మార్ట్‌సిటీ పనులు 80 శాతం పూర్తయినట్లు తెలిపారు. స్మార్ట్ రోడ్ల పనులు చివరి దశలో ఉన్నాయని, అక్కడక్కడా డ్రైనేజీల నిర్మాణం పూర్తి చేయాల్సి ఉందన్నారు. నగరంలో గతంలో ఉన్న రోడ్లకు భిన్నంగా స్మార్ట్ రోడ్లు నిర్మిస్తామన్నారు. కొత్త టెక్నాలజీతో స్మార్ట్‌సిటీ పనులు చేపడుతున్నామన్నారు. డంప్ యార్డు సమస్యను సైతం త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు. పేరుకుపోయిన చెత్తను బయోమైనింగ్ చేసి పూర్తిస్థాయిలో తొలగిస్తామని వెల్లడించారు. నగరం మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, ఇంటిగ్రేడ్ కమాండ్ కంట్రోల్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సిగ్నలింగ్ సిస్టమ్‌ను త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు. నగర ప్రజలకు నిత్యం తాగునీరందించేందుకు డీపీఆర్ తయారు చేస్తున్నామని తెలిపారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477.
**RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com